
## నవ్వితే నవ్వండి!



- సేకరణ : వాసంతి మాఘపు.

### మార్చ్!

టీచర్: పిల్లలూ! మనము ఈ రోజు ఇంగ్లీషు నెలలను గురించి నేర్చుకుందాం. మీరు సిద్ధమా?

పిల్లలు: అట్లాగే టీచర్!

టీచర్: జనవరి, ఫిబ్రవరి. మీరూ చెప్పండి.

పిల్లలు: జనవరి, ఫిబ్రవరి.

టీచర్: మార్చ్ ... (పిల్లలందరూ ఒక వరుసలో చక్కగా బయటికి వెళ్ళడం మొదలుపెట్టారు.)

టీచర్: ??? ☹

### ఆదివారం పత్రిక!

ఒకామె చాలా చిరాకుగా ఉంది. వార్తాపత్రిక చూడాలని గబగబా తిప్పి, కోపంతో పేపర్ తెచ్చే అబ్బాయిని చెడామడా తిట్టడం మొదలుపెట్టింది.

**ఆమె** : ఏరా! నీవు ఏనాడైనా టైమ్‌కి పేపర్ తెచ్చావా?

**పేపర్ అబ్బాయి:** అదేంటి అమ్మగారు, రోజు ఆరున్నర కల్లా మీకు పేపరు తెచ్చి పెడుతున్నాను కదా!

**ఆమె** : మరి ఈ రోజు పేపరు ఏది?

**పేపరు అబ్బాయి:** ఉదయాన్నే మీ మెయిల్ బాక్స్‌లో వేసానమ్మగారు.

**ఆమె** : మరి దానికి కాళ్ళేమైనా వచ్చాయా? 'ఆదివారం ప్రత్యేకం' కోసం వెదికితే, పేపరులో కనబడలేదు. ఏమయినట్లు?

**పేపరు అబ్బాయి:** 'ఆదివారం ప్రత్యేకం' రేపు వస్తుంది. ఈ రోజెందుకు వస్తుందండి?

**ఆమె** : ఓ! అందుకేనన్నమాట ఉదయం మీటింగ్‌కి వెళ్తే ఒక్కరూ కనబడలేదు.

**పేపరు అబ్బాయి:** ??? ☹

### డాక్టర్ - పేషంట్

**డాక్టర్:** నర్స్! 112వ నెంబర్ రూమ్‌లో ఆపరేషన్ చేసిన పేషంట్ ఆరోగ్యం ఎలా ఉంది?

**నర్స్:** హి యీజ్ పర్ఫెక్ట్‌లీ ఆల్‌రైట్ డాక్టర్.

**డాక్టర్:** అంత కచ్చితముగా ఎలా చెబుతున్నావు?

**నర్స్:** మీరు వస్తే ఫీజు ఎక్కడ కట్టవలసి వస్తుందోనని, పారిపోతుంటే చూసాను డాక్టర్.

**డాక్టర్:** ☹

*ఈసారికి ఇంతే! మళ్ళీ వచ్చే సంచికలో మరికొన్ని!!*